Estd. 1930. Reg. N. M. 3182.

# జమీన్ రైతు

సంపుటి — 19
సంచిక — 51
★
17—12—48
శుక్రవారం

'THE ZAMIN RYOT' An Andhra National Kisan Weekly, Nellore.

* సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు * నెల్లూరు * విడిప్రతిక 0-2-0 *

## లోకాభిరామాయణం

★ రాబ్ ! ఎవరీతడు?

★ అమానుల్లా గాథ ఒకటుంది!

★ కామన్వెల్తు సంబంధం-

• చుండి జగన్నాథం •

రాబ్! ఎవరీతడు? అరేబియాలోని అరబ్బీ ప్రజల నాయకుడైన అబ్దుల్‌రాబ్? లేక — దారిత విప్లవకారుడైన అబ్దుల్‌రాబ్?

ఇతడు అర్మేనియానివాసియైన ఇంజనీర్ ఆంటోనియస్ రాబ్ - ప్రతిభాశాలి. నాల్గుమాసాలలో బరోడాలో ఒక గ్లయిడర్ విమానకర్మాగారం నిర్మించాడు. గ్లయిడర్ విమానమునకు వైమానికుడు అక్కరలేదు. ఇక్కడ త్రిప్పినదరిపెడితే అక్కడకు పోగలవు. తొమ్మిదిమాసములలో రాబ్ ఒక విమానాన్ని తయారుచేశాడు. విదేశాలనుంచి అన్ని భాగాలు తెప్పించి - అతడు దానిని సమకూర్చలేదు. అన్ని భాగాలను ఇక్కడనే చేయించి - దానిని సిద్ధంచేశాడు.

రెయిన్‌కోట్ (వర్షంలో పిల్లవడకుండా పైనవేసుకొనే పెద్దకోటు) ప్లాస్టిక్‌తో తయారుచేసే కర్మాగారాన్ని బొంబాయిలో రెండునెలల్లో రాబ్ తయారు చేసినాడు.

నిర్బంధంలోవుండి - రాబ్ తప్పించుకున్నాడు. రాబ్ నాజీవిరోధి. హిట్లర్‌హయాంలో జర్మనీలో ఉనికి దుర్భరమైపోగా - ఇతడు తప్పించుకొని గ్రీస్‌చేరి - తరువాత ఇండియాలో అడుగుపెట్టినాడు. వెంటనే ఇక్కడ అతనిని అరెస్టుచేసినారు. ఈ టుంబంతో సహా నిర్బంధవాసమే అతనికి గతియైనది.

జర్మనీని ఆక్రమించిన అమెరికా - బ్రిటిషు అధికార్లను ఇతనిపై కనికరం లేకపోయింది. అనేక మంది పాతనాజీలను విడిపించారు. ఇతనిని అక్కడే వుంచినారు.

రాబ్‌చేసిన ఒక వైమానిక ఇంజనీరింగు మాడెలును అమెరికా యుద్ధకార్యాలయం స్వీకరించింది కూడా. ఇనప్పటికి రాబ్ ఇంజనీరుకు విముక్తి రాలేదు. అతడు మొత్తుకోగా, మొత్తుకోగా, వదలి పెట్టినారు. తక్షణమే ఇండియావిడిచి వెళ్లవలసిందని ఆజ్ఞాపించారు. అట్టి ఆజ్ఞ చట్టవిరుద్ధమని రాబ్ కోర్టులో పిటిషను పెట్టినారు. అంతలోగా బరోడాలో ఆశ్రయం సంపాదించుకున్నారు. మహారాజావారు మిత్రులైనారు. బరోడా పిరీకాస్పర్ ద్వారా రాబ్ బరోడా పౌరుడైనాడు.

ఇండియా పోలీసులు (అమెరికా - బ్రిటిష ప్రభుత్వాల కోర్కె మేరకు) రాబ్ ఇంజనీరును బరోడానుంచి ఇవతలికిలాగినారు. అందుమీదట బొంబాయి హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషను దాఖలుకాగా, రాబ్ బరోడాపౌరుడని, అతడు విదేశీయుడని, అతనిని అంటే అధికారం ఈదేశంలో ప్రభుత్వానికి లేదని తీర్పువచ్చింది.

ఐతే రాబ్ ఇంజనీర్ ఇక ఇక్కడవుండడు. తన ప్రావీణ్యాన్ని గుర్తించి, ఇండియాప్రభుత్వం తనవల్ల గౌరవం పొందవలెనని అయితే అగ్రహం లేదు.

★

అవిగో! జరీటోపీలు యెగిరిపోతున్నవి-
అంటే- జమీందారీపద్ధతి అంతర్ధాన మౌతున్న
దన్నమాట



అంబు లిచ్చునదియు అజ్ఞాతమగుశక్తి
మంత్రి నామమాత్రు మగును చూడ
కాల కర్మము లిట్లు కలసివచ్చిన వయా
విశ్వదాభివేమ, వినర రామా॥

ఆమానుల్లాగారు మరొకటేవుంది. పాకిస్తాన్ ఎలా ఆయనవచ్చి పోరాడితే అప్ఘనిస్థానంలో తిరిగి ఆయనకు సింహాసన కిరీటం పెడదామని ఆశపెట్టినారు. పాకిస్తాన్ ప్రతినిధి గులాంమహమ్మద్ పారిస్‌లో జరిగిన స్టర్లింగ్‌నిల్వల సభకు వెళ్ళి - వచ్చేటప్పుడు - రోమ్(ఇటలీ) నగరంలో అమానుల్లాతో సంప్రదించి వచ్చినని తెలిసింది. అమానుల్లా ఆ సంప్రదింపువల్ల మారిపోలేదని కూడా తెలిసింది.

అఫ్ఘన్‌దేశానికి పరిపాలకుడుగా అమానుల్లా వుంటేను. అతని సంస్కారదీక్ష - స్వాతంత్ర్య స్ఫూర్తి బ్రిటిషువారికి గిట్టలేదు. పదభ్రష్టుని

ముస్లిం యువకులకు విదేశ విద్యావ్యాసంగంలో ప్రావీణ్యం తెప్పించి, ముస్తఫాకెమాల్ పాషా టర్కీలో చేసినట్లుగా అఫ్గనిస్తానంలో ప్రజలను విద్యావంతులుగాచేసి, దేశంలో అభివృద్ధి వర్ధిల్లుటద్వారా శీఘ్రం పొందించి, తనసీమను కోలాయమానంగా చేయవలెనని అమానుల్లా సంకల్పించినాడు.

బ్రిటిషువారు కుట్రపన్ని - మతసంకుచిత వాదులలోని వ్యతిరేకతను రేకెత్తించి - బాచాకాకో అనే పేరుపోని తీసెంచే ఒక లేకరాయును నుంచుపెట్టి - ఆ కిరాతి వన్నాగంద్వారా అమానుల్లాను పదభ్రష్టుని చేసినారు.

అట్టి బ్రిటిష్ బావమరిదులతో ఏకమైన పాకిస్తాన్‌తో కలిసి - తనకు ఆత్మీయమైన అఫగన్ సింహాసనంపైకి దుముకడం అమానుల్లా ఇష్టపడలేదు.

అమానుల్లా - ఎనిమిదవ ఎడ్వర్డువంటి వారికి పదవుల మోహం పుట్టించవు. సింహాసనమంత్రి లేపంచే త్యాగధనులువారు.

★

బ్రిటిష కామన్వెల్త్‌లో - మరలనా. బ్రిటిష్ అనేమాట ఇప్పుడులేదు. కామన్వెల్తులో మనం రాజకీయంగా వుండవలెనా లేదా అనే అంశంపై చాలా వివాదం చెలంగింది. బ్రిటిష్ ప్రభుత్వమును మెచ్చుకొని అందులో వుంటవమా. బ్రిటిష్ ప్రభుత్వంగీతిని అంగీకరించలేక అందులో వుండవద్దనమా అనేప్రశ్నలు వినవచ్చినవి.

దానివిషయమై లోకానికి పాఠకునకు ఈ రచయిత అభిప్రాయాలను ఎరుగుదురు.

అది ఎట్లున్నప్పటికీ ప్రగతిశీలం కల్గిన విదేశీరాజ్యాలతో వ్యాపారం, ఆహారం, తదితర ప్రజల సౌకర్యములను పొందేనిమిత్తం మన జాతీయ గౌరవమునకు, సంపూర్ణమైన స్వేచ్ఛను భంగం లేని పద్ధతిని ఏదేశంతో సంబంధించినా అభిగినా, మనకు సంతోషమే.

అటువంటి ఏర్పాటు ఒకటి స్కాట్‌లాండ్ - ఇంగ్లాండు ప్రభుత్వాల మధ్య జరిగింది. అది ఆరోగ్యమునకు సంబంధించినవిషయం. బ్రిటిష్ గడ్డన అస్వస్థులైనవారికి అందరికి వైద్యసహాయం - రోగనిదానం, చికిత్స, మందులఏర్పాటు, ఆస్పత్రిలో స్థానం - అంతా ఒకనిర్దానంప్రకారం ఏర్పాటైనది. అటువారికొంత, పాట్టరీ, డెంట్రీ, కళ్ళజోళ్ళు, కాళ్లూచేతులు కృత్రిమంగా కొంత, కార్మికుల వేతనములలో ఒకవంతుచేసి ఆ నిర్ణయమునకు ఇస్తాను

★ కొరవ 4.వ పేజీలో—

## శ్రీ సీతారామ యింజనీరింగ్ వర్క్సు & సామిల్సు

చెట్టిగుంటరోడ్ — స్టోన్‌హవుస్‌పేట, నెల్లూరు

మా మిల్లువద్ద అన్నిజాతుల మాన్లు — కొయ్యలు కోరినప్రకారము హోలుసేల్‌గా నరసమైనధరలకు — వెంటనే మిషను అమర్చుకొనుటకు ఇవ్వబడును. కాస్టింగులు — లేతుమిషను మీద టర్నింగు పనులు ఖచ్చితముగను — నరసముగను — అమితముగను సకాలములో ఇవ్వగలము. మిషనరీ - లారీ - మోటారువాహనములకు కూడా ఎలెక్ట్రిక్ వెల్డింగు పనులుచేయబడును. ఆయిలుయింజనులు పూర్తిగా రిపేరుచేసి - మావద్దనే ట్రయలుచేసి ఇవ్వగలము. రైసుమిల్లులకు సంబంధించిన పెద్ద ఆయిలు - స్టీము - గ్యాసు యింజనులు రిపేరు కావలసినను మాకు తెల్పిన యింజనులున్నచోటికే వచ్చి రిపేరుచేసి ట్రయలుచేసి ఇవ్వగలము. చిన్న గుంటూరుజిల్లాలోని ఆయిలు యింజనులకు - షాఫ్టులు కావలసిన కప్లింగులు వెల్డింగుతో తయారుచేసి ఇవ్వగలము. పెద్ద రైసుమిల్లు ఆయిలుబావులు తిరుగుటకు పెల్లెరులు కూడా మేమే తయారుచేసి ఇవ్వగలము — పెనలు, కడాయిలు, మునుములు, తెనగలు వగైరాలు మిల్లులో చెప్పులుచేసి ఇవ్వగలము.

చింతా రాఘవయ్య, మేనేజర్.

చిత్రజగత్

"సీత 'ద్రోహి'గాదు, చిత్రానికంతకు
వన్నెదెచ్చి మెప్పుగన్నదుహిత
పేదవారిలోన పెనుయోగ్యతుందిరా
విశ్వదాభిరామ, వినురవేమ"

ఇది పరిశ్రాంతకమైన చిత్రం. దర్శకుడు గృహప్రవేశంనాడు బాగొట్టుకున్న విశేషాన్ని తిరిగి వర్తిగానుంతోగూడా రాబట్టుకున్నాడన్నమాట.

కథావిధాన సహజమై, సహేతుకమై, రుచి, అరుదతను గలిగిస్తున్నది.

పాటలన్నీ శబ్దగ్రాహణం మున్నగు సాంకేతిక రాగాలన్నీ పరిపూర్ణ పొందికగలిగి చిత్రానికి ఒక నూతనశోభను గూర్చుతున్నవి.

రాజపాత్రోపాసనమంటే, పూరిగుడిసె దాకా వ్యథావ రామణీయకతను పెదబల్లుతున్నవి.

సంగీతంలో పరోత, సీతలు ఒకరికంటె ఒకరు ముందడుగువేశారు. పాటలు హిందీని అనుకరించు టయేగాక చివనిగూడా అనుకరించినవి. మేందరకు హిందీచిత్రాలకున్న మెరుగులన్నీ యందు యిమిడిపోయినవి.

నేటి ధనిక, పేద తత్వోపాసనలో పూగిపలాడుతున్న సామాన్యజనాన్ని యీచిత్రం బాగా ఆకర్షిస్తుంది. ఒకవర్గాన్ని మరొకవర్గము ద్వేషించేవిధంగా గాకుండా సమవారబోధనాపద్ధతిలో ధనిక హృదయాలను కరిగించేవిధంగానుంటె బాగుండేది. అంటే హింసాపరిత్యాగకంగాగాక పేర్మిసహాయిగా చిత్రిస్తె బాగుండేదని అర్థము. నేటి అల్లకల్లోలిత భారతావనికి ఆర్థికంపుట్టించనవసరము. అనగా కమ్యూనిస్టు హింసాపంథాలోగాక ..గా ధీ ప్రేమ మధుర రసపరివాహితల శరణక్షేత్రాన్ని వ్యవసాయంచేయడం మంచిదని శాస్త్రము. ఈచిత్రం కాంగ్రెస్ వ్యతిరేకపరిపాలనకుగూడా ఉపకరిస్తుంది. ఫ్యాక్టరీయజమాని.హాలీ;



జెమినీవారి 'చక్రధారి'లో కుమ్మరివాడు శ్రీ నాగయ్య

## 'ద్రోహి' మాంచి జాతకంగల చిత్రం

రైతు వ్యవసాయకూలీ సమస్యాపరిష్కారమార్గాల సూచించే ఫిలిములను పరిశుత్వము తీయుటె బాగుండును.

కమ్యూనిస్టులను నిర్మూలించడంతోగాక, ఆయన కారణాన్ని లేకుండా చేయుటకు పేద, ధనికవర్గాలను ఏకంచేసేమార్గాలను అన్వేషించి, వాటిని సంస్కరణాలద్వారా అమలు జరిపి, ఫిలిములద్వారా ప్రచారం చేయించడం నేటి ప్రథమకర్తవ్యము.

సరోజ కథలో కమ్మదనాన్ని సంగీతంతోను, సీత పేదతనంలోని యోగ్యతను నటన, మధురగేయాలోను మనకు చెప్పిరి. పేదధర్మంలోని రహస్యాన్ని దాక్టరు ప్రబోధించారు. హృదయంలేని ధనిక తత్వపు రివాల్వర్ దెబ్బను గంగాధరం మనహృదయాకుహరాల్లో ధ్వనింపజేశారు. మనఅనెప్టు రోగ్ రాముడు అనెప్టు రౌడీజాన్ని, పల్లెటూరి పక్కీరలో మనకు ప్రదర్శించారు. తనకై అన్యహితార్థపూతకులైన దైత్యరాజు తన స్వార్థదుర్గంధాన్ని మనకు ఆఘ్రాణింపజేశారు.

అంటే సంగీతంలో అవతరించ్మిన యీవరలక్ష్మి పిల్ చేసింది; లక్ష్మీరాజ్యం తన అభినయంకంటె దీంతోమెరుగెక్కింది; కొత్తవారైన ప్రకాశరావు తనపాత్రను చక్కగాపోషించారు. ప్రసాద్ అనస్టు రోగలో రొంగగించిన ఉద్ధారదాధిపత్య యోగంతో తరేరాజించారు. ఇక్కాదయి.

హాస్యం వ్యర్థాపంగాలేదు. ఎవరావ్వ స్వర్గసీమలోకంటే, దాంరాజాలోకంటె ఒకమెట్టుకిందకు దిగరాదేమో!

సంక్షేంపగా అన్నివిషయాల సింహావలోకనం చేసిచూస్తేనేసుకుంటాను. ఫిలిము దనజాతకంలో పుట్టింది. యొక్కడ జాడిని ప్రేక్షకులంవర్ష్మకర్దం విపరీతంగా పుండనివార్త. పండితపామరులకంతా నచ్చిందన్నమాట. చిత్రం సామాన్యజాతికి సంబంధించినా, అర్ధసైయోగంలో విశిష్టతరగతికి చెందింది.

దర్శకుడు దీనితో మంచియోగ్యతాపత్రాన్ని సంపాదించుకొన్నాడు. కళాకాంతులతో ఉత్తమచిత్రాన్ని ప్రసాదించిన నిర్మాతలు వంద్యులు.

—విమర్శకుడు.

## రైతుపంచాంగం

— దేశస్థితి —

1948 డిసెంబరు తే 20 దీ. సింహమందు శని వక్రం. గురునకు రమాకాశయుండు అపచారము. శ్లో॥ అతిచారగతే జీవేవక్రిస్థోపి శనైశ్చరః॥ హాహాకారం జగత్సర్వం దుర్భిక్ష సమరాంబరం ॥౭॥ ప్రపంచమంతటను, హాహాకారము, దుర్భిక్షము, రాజకీయకల్లోలములు, హాని యిత్యాది అరిష్టములు, పూర్వవాణిజ్యములు అవకాశము.

సర్వధారి మార్గశీర్ష కృష్ణపక్షం

డిశ ఎమ

18 శని విదియ పగలు 11-1 గం॥ల వరకు
19 ఆది తదియ పగలు 8.45 గం॥ల వరకు
[తదుపరి చవితి]
20 సోమ పంచమి రాత్రి 4.4 గం॥ల వరకు
21 మంగళ షష్ఠి రాత్రి 1.46 గం॥ల వరకు
22 బుధ సప్తమి రాత్రి 11.37 గం॥ల వరకు
23 గురు అష్టమి రాత్రి 9-4 గం॥ల వరకు
24 శుక్రి నవమి రాత్రి 8.1 గం॥ల వరకు.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.




ఈసంవత్సరానికంతా ఇదే ఉత్తమచిత్రం

స్వతంత్రా ఫిలింసువారి

సముజ్జ్వల సాంఘిక చిత్రం

ద్రోహి



2వ వారం నెల్లూరు వినాయకలో

| | | | |
|---|---|---|---|
| విజయవాడ | - దుర్గాకళామందిరం | నేటినుండి | |
| విశాఖపట్నం | - పూర్ణాథియేటరు | గుంటూరు | - రాధాకృష్ణ |
| విజయనగరం | - శ్రీకృష్ణసినిమా | కాకినాడ | - మెజస్టిక్ |
| ఏలూరు | - పాండురంగ | త్వరలో చూడండి | |
| తెనాలి | - సత్యనారాయణ | రాజమండ్రి - | మచిలీపట్నం |
| గుడివాడ | - శ్రీనివాస | కర్నూలు - బళ్లారి | - కడప |